RNI-TELTEL/2017/72695

21 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :167

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## ఉప్పల్ నియోజకవర్గంలో ఏం జరుగుతుంది...



- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తుంది.
- ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు ఆశిస్తున్న వారు ఉన్నతమైన పదవులు అనుభవించిన వారే..
- గతంలో బండారు లక్ష్మారెడ్డికి ఎలాంటి పదవి అందలేదు.కేవలం అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించిన వ్యక్తి...
- బండారు లక్ష్మారెడ్డి అంటే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా...
- నేటికి ఎలాంటి ఆరోపణలు లేకుండా ఉన్న నిజమైన నాయకుడు.

వివరాలు 2లో..

సీనియర్ వర్సెస్ జూనియర్....

లోకల్ వర్సెస్ నాన్ లోకల్.......

(శుభ తెలంగాణ ప్రత్యేక కథనం, ఎడిటర్ చంద్రశేఖర్ చమార్)

ఉప్పల్ నియోజకవర్గంలో ఏం జరుగుతుంది ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తుంది.పార్టీ గెలుపు కోసం బలమైన నాయకుడు కావలసిందే నియోజకవర్గంలో జరిగే పరిణామాలు రీత్యా మూడుముక్కలాటగా కొంతమంది సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ సీనియర్ వర్సెస్ జూనియర్, లోకల్ వర్సెస్ నాన్ లోకల్ గానే నడుస్తున్న వైనం. పెద్ద ఎత్తున అభ్యర్థి ఎవరని చర్చ జరుగుతుంది. ఎందుకంటే ఇతర పార్టీల నుండి కూడా పోటీ గట్టిగానే ఉంటుందని చెప్పొచ్చు.ఉప్పల్ నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా బండారు లక్ష్మారెడ్డి రాజకీయ ప్రస్థానం.గతంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో పార్టీతో సంబంధం లేకుండా తనకంటూ ఒక ప్రత్యేకమైన ఆదర అభిమానులను పొందిన వ్యక్తి బండారు లక్ష్మారెడ్డి.రాజకీయ పరిణామాల రీత్యా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి వచ్చిన ఎలాంటి పదవి ఆశించకుండా అధిష్టాన నిర్ణయాన్ని తూచా తప్పకుండా పాటించి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడానికి ఎంతో కృషి చేశారు.

### లోకల్ వర్సెస్ నాన్ లోకల్

అయితే ఉప్పల్ నియోజకవర్గంలో ఇతర జిల్లాల నుండి వచ్చి స్థిరపడిన వారు ఎక్కువ స్థానికులతో పోల్చుకుంటే వారు ఎక్కువ అని చెప్పాలి.స్థానికులు రాజకీయంగా కొంతవరకు దూరం అవడంతో ఇతర జిల్లాలకు సంబంధించిన వారు ఇక్కడ స్థిరపడి నాయకులుగా పెద్దపెద్ద పదవులు అనుభవిస్తూ చివరికి ఎమ్మెల్యే అభ్యర్థిని నిర్ణయించే స్థాయికి చేరారు అంటే ఉప్పల్ నియోజకవర్గంలో రాజకీయ నాయకుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది.కానీ ఈసారి ఎన్నికల నేపథ్యంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని స్థానికుడైన బండారు లక్ష్మారెడ్డి ని అభ్యర్థిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.అందుకోసం ఎంతటి సహసానికైనా వెనకాడమని స్థానిక ప్రజలు చెబుతున్నారు.



## సైబర్ చీటర్స్

- దేశవ్యాప్తంగా భారీ నెట్‌వర్క్!.. లక్ష మందికి రూ.500 కోట్లకు టోకరా
- వ్యాపారాలు, ఉద్యోగాల పేరుతో ట్రాప్.. వర్సిటీ సీట్ల పేరిట విద్యార్థులకు..
- చీటర్ రోనాక్ భరత్ నెట్‌వర్క్ చూసి అవాక్కైన సైబర్ క్రైమ్ పోలీసులు

వివరాలు 2లో..




## ఖర్గేతో టీకాంగ్రెస్ నేతల భేటీ



ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై చర్చ

వివరాలు 2లో..

గాంధీభవన్‌లో రాజీవ్‌కు ఘన నివాళి

ఠాక్రేతో జగ్గారెడ్డి భేటీ.. ఎన్నికలపై చర్చ



- సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటన
- పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ సీఎం
- జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన వైనం
- మెడికల్ కాలేజీ, బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు ప్రారంభోత్సవం

## మళ్లీ వచ్చేది మేమే..!

గతంలో కంటే ఐదారు సీట్లు ఎక్కువే గెలుస్తాం..

### సందేహమే అక్కర్లేదు: కేసీఆర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రంలో మళ్లీ తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస ) అద్భుతంగా మరోసారి గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో ఎవరికీ ఎలాంటి సందేహం లేదన్నారు. అంతేకాదు..

వివరాలు 2లో..

# ఉప్పల్ నియోజకవర్గంలో ఏం జరుగుతుంది....





## సీనియర్ వర్సెస్ జూనియర్....

రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీనియర్ల కంటే జూనియర్లకే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయ పరిణామాల దృశ్య పార్టీ ని బలోపేతం చేయడానికి, క్యాడర్ ని పెంచడానికి, ప్రభుత్వాన్ని స్థిరంగా నిలబెట్టడానికి అధికార పార్టీ తన ప్రణాళికలో భాగంగా ఉద్యమకారుకు సైతం బుజ్జగించి ఇతరులకు అవకాశం కల్పించిన సంగతి మనందరికీ విధితమే. కానీ ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు ఆశిస్తున్న వారు ఉన్నతమైన పదవులు అనుభవించిన వారే.వీరితో పోల్చుకుంటే బండారు లక్ష్మారెడ్డి ఎలాంటి పదవి కోరుకోకపోగా కేవలం పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి అధికార బీఆర్ఎస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొంది ఉన్న సంగతి ప్రజలందరికీ తెలిసిందే. మళ్లీ ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలవాలంటే బలమైన నాయకుడు బండారు లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే గెలుస్తారని నియోజకవర్గ ప్రజలు స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు కోరుకుంటున్నారు.

- మొదటి పేజీ తరువాయి

కెసిఆర్,కేటీఆర్ లు బండారి లక్ష్మారెడ్డి పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొని తనకున్న మాస్ ఫాలోయింగ్ ను మరొకసారి అధిష్టానానికి చూపించారు.ప్రస్తుత ఎమ్మెల్యే కంటే బలమైన నాయకుడుగా నియోజకవర్గంలో పేరుపొందారు సొంత నిధులతో బి ఎల్ ఆర్ ట్రస్ట్ ను ఏర్పాటుచేసి పేద ప్రజలకు అండగా నిలిచి పెద్దన్నగా పాత్ర పోషించారు. ట్రస్ట్ ద్వారా వారు చేసిన సేవలు విద్యార్థులకు, వృద్ధులకు, వితంతువులకు, అనాధలకు, నిరుద్యోగులకు, మహిళలకు, కుల సంఘాలకు వెలకట్టలేం. అభివృద్ధి అంటే అధికారం ఉంటేనే చేసేది కాదని ఆలోచనతో కూడా చేయవచ్చని తన నియోజకవర్గ ప్రజలకు విభిన్నమైన ఆలోచనతో సేవలందిస్తున్న బండారు లక్ష్మారెడ్డి. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటుచేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు.అలాగే ఎక్కువగా యాక్సిడెంట్ జరిగే ప్రాంతాలలో కుంభాకార అద్దాలను అమర్చి యాక్సిడెంట్లు జరగకుండా చేశారు. ప్రమాదానికి గురైన వారికి ఆర్థికంగా సహాయం చేసి వారి జీవితానికి భరోసా కల్పించారు. ఎంతోమంది విద్యార్థులను దత్తకు తీసుకుని వారికి ఉచిత ను విద్య అందించారు. ముందుచూపు కలిగిన నాయకుడు అని మరొకసారి తనదైన శైలిలో నియోజకవర్గ ప్రజల కోసం చేసి చూపించిన వ్యక్తి.ఈరోజుల్లో రాజకీయమంటే కేవలం అంగు ఆర్భాటలతో వెలిగిపోయే రాజకీయ నాయకులనే చూసాం కానీ నేటికీ ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా ఒక సామాన్య వ్యక్తి లాగా తిరగడం గొప్ప విషయమే.ఉప్పల్ నియోజకవర్గం లో బండారు లక్ష్మారెడ్డి అంటే తెలియని గడప లేదు ప్రతి ఇంటికి పెద్దన్న లాగా ఏదో రకంగా వారి కుటుంబాన్ని ఆదుకొని ఉప్పల్ ప్రజల మనసులో ఒక మనసున్న మారాజుగా నిలిచిన ఘనత కేవలం బండారు లక్ష్మారెడ్డి దే.ఎంతోమంది నాయకులను చూసాం కానీ బండారు లక్ష్మారెడ్డి లాంటి నిజాయితీ కలిగిన వ్యక్తిని చూడడం అరుదుగానే అని చెప్పవచ్చు అలాగే ఉప్పల్ ప్రజల ఇలాంటి నాయకుడిని పొందడం అదృష్టమని భావించాలి. ఇదంతా కేవలం లక్ష్మారెడ్డిని పొగడడానికి కాదు ప్రజలకు వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ రాస్తున్న ఆర్టికల్ నిజమైన నాయకుడిని ఎన్నుకోవడంలో శుభ తెలంగాణ తెలుగు దినపత్రిక చిన్న ప్రయత్నం.నియోజవర్గంలో ఎలాంటి ఆరోపణలు లేకుండా కేవలం లక్ష్మారెడ్డి అంటే ప్రజలకు ఒక నమ్మకం, భరోసాని అనే నానుడి ఉంది.ప్రజల ఆలోచనలను అర్థం చేసుకొని వారికి మంచి పాలనను అందించే సమర్ధత, సామర్థ్యం ఉందని భావిస్తున్న నియోజవర్గ స్థానిక ప్రజలు.ఒక మంచి పనికి సహకరించకపోవడం,ఒక మంచి నాయకుని ఎన్నుకోకపోవడం ప్రజాస్వామ్యాన్ని అంధకారంలోకి నెట్టు నెట్టివేయడమే.గతంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రెడ్డి.మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పటి నుండి మొదలుకొని నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవ అంతా ఇంతా కాదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఒక పెద్ద దిక్కుగా ఉండి వారికి దక్కాల్సిన అభివృద్ధి ఫలాలను వారికి అందించారు. నేటికీ వారు చేసిన పనులు అద్దం పట్టినట్టు కనిపిస్తాయి కానీ కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం పార్టీల పేర్లతో విమర్శలు చేయడం బాధ కలిగించడమే. ఇప్పుడున్న పరిస్థితుల్లో బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలో పోటీ చేస్తే గెలుపు ఖాయమని శుభ తెలంగాణ సర్వే రిపోర్ట్..

# మళ్లీ వచ్చేది మేమే!

- మొదటి పేజీ తరువాయి

ఈ సారి బీఆర్ఎసకు గతంలోకంటే ఐదారు సీట్లు ఎక్కువే వస్తాయనీ చెప్పారు. 'ఎన్నికలొస్తే ఆగం కావద్దు. మన రాతను మనమే రాసుకునే గొప్ప ఆయుధమే ఓటు' అని పేర్కొన్నారు. ఆదివారం సూర్యాపేట లో రూ.407 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రగతి నివేదన' బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు. 'సభలో నేను చెప్పిన విషయాలను ఇక్కడే వదిలేయకుండా గ్రామాలకు పోయి చర్చ పెట్టండి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కొత్తోళ్లు కాదు. వాళ్ల ఆకు పసరు తాగినట్టుంది. ఒక్క అవకాశం ఇవ్వండని అడుగుతున్నారు. 50 ఏళ్లు అవకాశం ఇస్తే ఏనాడైనా ప్రజల గురించి ఆలోచించారా?' అని సభికులను ప్రశ్నించారు. ఏనాడైనా సూర్యాపేటలో కళాభారతి గురించి, నల్లగొండలో అభివృద్ధి పనుల గురించి మాట్లాడారా? అని అడిగారు. మళ్లీ వాళ్లు ఎందుకు ఓటు అడుగుతున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతు చనిపోతే ఆపద్బంధు కింద రూ.50 వేల కోసం ఆరు నెలలు తిరిగినా రూ.10వేలో, రూ. 20వేలో ముఖాన కొట్టేవారని.. సాయం కోసం ఆఫీసులకు వెళ్తే కరిచినట్లు మాట్లాడేవారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో దురదృష్టవశాత్తు రైతు చనిపోతే వారి కుటుంబం బజారున పడకుండా ఉండేందుకు ప్రభుత్వమే ప్రీమియం చె ల్లించి, రూ.5 లక్షల బీమా సొమ్ము అందిస్తోందన్నారు. కల్యాణలక్ష్మి రూ.50 వేలతో ప్రారంభించి ఇప్పుడు రూ.లక్షకు పైగా అందిస్తున్నామని.. ఆసరా పింఛన్‌ను రూ.1000తో ప్రారంభించి 2 వేల వరకు తీసుకొచ్చామని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్ రాజ్యంలో కేవలం రూ.200 పింఛన్ ఇచ్చేవారని గుర్తుచేశారు. అలాంటి కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెబుతున్నారని.. ఆ పార్టీ అధికారంలో ఉన్న ఛత్తీసగఢ్, కర్ణాటక, రాజస్థాన్‌లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 'వాడు రూ.4 వేలంటే నాకు 5 అనరాదా?' అని వ్యాఖ్యానించారు. ము న్ముందు పింఛన్లు పెంచుతామని, ఈ విషయాన్ని రాబోయే రోజుల్లో ప్రకటిస్తానని కేసీఆర్ చెప్పారు.

### ధరణి తీస్తే రైతుబంధు ఎలా రావాలి?

ధరణి ని రైతుల బాగు కోసం తెచ్చామని కేసీఆర్ అన్నారు. వీఆర్వోలు యల్లయ్య భూములు మల్లయ్యకు మల్లయ్య భూములను భూమయ్యకు రాసేవారని.. దాన్ని సరిదిద్దమని అడిగితే 'ఒట్టిగనే అయితదా బావా' అంటూ రైతులతో అంటుండేవారని గుర్తుచేశారు. ధరణి వల్ల 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని, 5 నిమిషాల్లో మ్యుటేషన్ పూర్తవుతుందని తెలిపారు. ధరణి అంటే ప్రభుత్వం వద్ద ఉన్న పవర్‌ను తొలగించి, రైతుల బొటనవేలుకు ఇవ్వడమేనని చెప్పారు. ధరణిని తీసేస్తామన్న వాళ్లను గంగలో కలపాలని ఆయన అన్నారు.

### కాంగ్రెస్ వస్తే అంతే..

కాంగ్రెస్ వస్తే పైరవీకారులదే రాజ్యమవుతుందని, ఏ పని కోసం ఆఫీసకు వెళ్లినా రోజుల తరబడి వేచి ఉండాల్సిందేనని కేసీఆర్ అన్నారు. కాంగ్రెసకు చెందిన ఓ పుణ్యాత్ముడు ఇటీవల జిల్లాలో పాదయాత్ర చేస్తూ సూర్యాపేట జిల్లాకు కాళేశ్వరం జలాలు ఎక్కడ వచ్చా యో చూపించాలంటూ సవాల్ విసిరారని.. గ్రామగ్రామానికి వెళితే కాల్వల్లో పారుతూ కనిపిస్తాయని పరోక్షంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్కపై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 ఎమ్మెల్యే స్థానాలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి జగదీశ్‌రెడ్డి తనతో కొట్లాడి, రూ.30 వేల కోట్లతో యాదాద్రి పవర్ ప్లాంటు నిర్మాణం చేయిస్తున్నారని తెలిపారు.

### రుణమాఫీ చేసిన ఏకైక సర్కారు మాదే..

కరోనా రావడం, మోదీ నోట్ల రద్దు చేయడంతో ఆలస్యం జరిగినప్పటికీ రూ.37 వేల కోట్లతో రెండు విడతలుగా రైతుల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభు త్వం తమదేనని కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం లో 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నారని.. ఈ స్థాయిలో ధాన్యం ఉత్పత్తితో రాష్ట్రంలో ఉన్న రైస్ మిల్లులు కూడా సరిపోవడం లేదన్నారు. ఇంకో ఏడెనిమిదేళ్లలో భారతదేశం గర్వపడే విధంగా తెలంగాణ రైతులు అభివృద్ధి చెందుతారన్నారు.

### ముందస్తు అరెస్టులు

సూర్యాపేట క్రైం: సీఎం పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా ఆదివారం తెల్లవారుజామునే అరెస్టు చేశారు. సీఎం సూర్యాపేట పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆయనను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్‌తో పాటు సీపీఎం, టీజేఎసకు చెందిన పలువురు నేతలను కూడా అరెస్టు చేశారు. మరోవైపు.. సీఎం పర్యటన సందర్భంగా హైదరాబాద్-విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి మీదుగా తరలించారు. దీంతో చిల్లేపల్లి టోల్ గేట్ వద్ద ట్రాఫిక్ జాం అయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# ఖర్గేతో టీకాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్లలో ఈ నెల 26న జరగనున్న బహిరంగ సభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటిస్తారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖర్గే నివాసంలో ఆదివారం భట్టి నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ నేతలు భేటీ అయ్యారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో పొందుపరచాల్సిన అంశాలపై చర్చలు జరిపారు. ఉదయం 10.50 గంటలకు ప్రారంభమైన భేటీ మధ్యాహ్నం 12.20 గంటలకు ముగిసింది. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడారు. తాము క్షేత్ర స్థాయిలో పర్యటించి, ప్రజల నుంచి తీసుకున్న అభిప్రాయాలను, రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలను ఖర్గే దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అన్ని విషయాలను, అంశాలను క్రోడీకరించి చేవెళ్ల సభలో ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తారన్నారు.

### రాజీవ్‌కు ఘన నివాళులు..

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, పార్టీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ టీపీసీసీ డాక్టర్స్ సెల్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో ఠాక్రే చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను పంచారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాభవన్‌లో రాజీవ్‌గాంధీ జీవిత చరిత్రపై రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. రక్తదాన శిబిరాన్నీ ఏర్పాటు చేశారు. మరోవైపు, వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల కూడా రాజీవ్‌కు నివాళులర్పించారు. "21వ శతాబ్దపు భారతదేశానికి మార్గం వేసిన దూరదృష్టి గల ప్రధాని రాజీవ్‌గాంధీ.. తమ నాయకత్వంలో లక్షలాది మంది జీవితాల్లో గొప్ప మార్పును తెస్తున్న క్రమంలోనే రాజీవ్‌గాంధీ, వైఎస్సార్‌లు పరమపదించారు. దేశం వారిని మరిచి పోదు"

అని ట్వీట్ చేసి.. రాజీవ్, వైఎస్సార్ కలిసున్న ఫొటోను జత చేశారు. కాగా, దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజిగూడలోని ఆయన విగ్రహం వద్ద పార్టీ నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారని వ్యాఖ్యానించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని రేవంత్ ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాణానికి బొమ్మాబొరుసుల్లాంటివని, వారిద్దరిది ఫెవికాల్ బంధమని మండిపడ్డారు.

# సైబర్ చీటర్స్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సైబర్ చీటర్స్ ..! ఆన్‌లైన్‌లో ఏదో ఒక పేరుతో మోసాలకు పాల్పడుతారు..! అమాయకుల పుట్టి ముంచి, లక్షలు, కోట్లు కొల్లగొడతారు. కానీ, ఇటీవల హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు(అరెస్టు చేసిన ఘరానా సైబర్ మోసగాడు రోనాక్ భరత్ కక్కడ్ రూటే సపరేటు..! వర్సిటీల్లో సీట్లు మొదలు.. ఉద్యోగాల దాకా, వ్యాపారాల పేరుతో టోకరా మొదలు.. షేర్ మార్కెట్‌లో కాల్స్ పేరుతో చీటింగ్ దాకా.. అన్ని రంగాల్లోనూ సైబర్ ప్రపంచంలో మోసాలకు పాల్పడడం ఇతని స్టైల్..! అంతేనా..? దేశవ్యాప్తంగా భారీ నెట్‌వర్క్ ఇతని సొంతం. ఆ నెట్‌వర్క్‌లో యాప్ డెవలపర్లు, సోషల్ మీడియా మేనేజర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు.. ఇలా పలు రంగాలకు చెందినవారు ఉన్నట్లు తెలుసుకుని, పోలీసులే అవాక్కయ్యారు. ఇదీ.. అదీ.. అని కాకుండా, నెటిజన్లు, ఉద్యోగార్థులు, విద్యార్థుల అవసరాలను సొమ్ము చేసుకునేలా రోనాక్ అనేక రకాలుగా మోసాలకు పాల్పడుతున్నాడు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, జాబ్‌సైట్స్, వర్సిటీల వెబ్‌సైట్ల నుంచి ఉద్యోగాలు, పార్ట్‌టైమ్ జాబ్స్, బిజినెస్, షేర్‌మార్కెట్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ తదితర అంశాలపై ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరిస్తాడు. వారిని టెలిగ్రామ్ చానల్స్ లో చేరుస్తాడు. అలా తన మోసాలకు తెరతీస్తాడు. నెటిజన్లు దేనికోసమైతే సెర్చ్ చేస్తుంటారో.. దాన్ని వెంటనే అందజేస్తామంటూ నమ్మబలుకుతాడు. టెలిగ్రామ్‌లో నకిలీ యాప్స్ లింకులు(%ఖీఘఎవ ఖజూజాం శ్రీఱఅఎం%) పంపి, క్రమంగా వేలు, లక్షలు కొల్లగొడతాడు. ఇలా దేశవ్యాప్తంగా లక్ష మందికి పైగా అమాయకులను బురిడీ కొట్టించి, రూ.500 కోట్లు దండుకున్నట్లు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు లెక్కతేల్చారు. తవ్వుతున్న కొద్దీ ఇతని మోసాలు బయటపడుతున్నాయని ఓ అధికారి 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. "ఉద్యోగార్థులు, వ్యాపారులు, విద్యార్థులే కాదు.. కొన్ని కంపెనీలను కూడా రోనాక్ మోసగించినట్లు గుర్తించాం. అందుకోసం డార్క్‌వెబ్‌ను వాడుకుంటాడు. నకిలీ ఈ-మెయిల్స్ సృష్టించి, ఇతర దేశాల సంస్థలతో వ్యాపార ఒప్పందాలున్న దేశీయ సంస్థలను మోసగించి, కోట్లు దండుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కోవలో హైదరాబాద్‌కు చెందిన కొన్ని వ్యాపార సంస్థలు కూడా మోసపోయాయి. అంటే.. డార్క్‌వెబ్‌లోని యాప్స్ ద్వారా ఆయా సంస్థల పేరుతో ఈ-మెయిల్ ఐడీలు సృష్టిస్తాడు. నకిలీ ఈ-మెయిల్ ఐడీలతో ఆయా సంస్థల అకౌంట్స్ విభాగాలకు మెయిల్స్ పంపి, డబ్బులను కొల్లగొడతాడు. ఈ క్రమంలో తైవాన్, చైనాకు చెందిన అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లతో రోనాక్ సంబంధాలను ఏర్పరుచుకున్నట్లు గుర్తించాం" అని వివరించారు.

### దేశవ్యాప్తంగా నెట్‌వర్క్

పోలీసులకు చిక్కకుండా రోనాక్ ఎన్నో ఎత్తులు వేస్తుంటాడు. 'కానూన్ కా హాత్ లంబా' అన్నట్లుగా ఈ నెల 12న హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అతని ఆటను కట్టించారు. ముంబైలో అరెస్టు చేసి, హైదరాబాద్‌కు తరలించారు. ఆ వెంటనే జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించి, జైలుకు పంపారు. కోర్టు అనుమతితో మూడ్రోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. రోనాక్‌ను విచారిస్తున్న కొద్దీ అవాక్కవ్వడం పోలీసుల వంతవుతోందంటే.. అతని మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా సైబర్ నేరగాళ్లు తమ పరిధి వరకే మోసాలకు పాల్పడతారు. అయితే.. రోనాక్ మాత్రం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న సైబర్ చీటర్లతో ఓ భారీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు. భారతీయ భాషలు తెలిసిన సోషల్ మీడియా మేనేజర్లు(పెట్టుబడులు, వ్యాపారావకాశాలపై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తుంటారు), టెలిగ్రామ్‌లో ఉద్యోగాలు, పార్ట్‌టైమ్ జాబ్స్‌పై ప్రచారం చేసేవారు మొదలు.. నకిలీ యాప్స్ తయారు చేసే టెకీలు, తాను పోలీసులకు ఎట్టిపరిస్థితుల్లోనూ పట్టుబడకుండా ఉండేందుకు పోలీసుల్లా ఆలోచించే సైబర్ సెక్యూరిటీ నిపుణులు, హ్యాకర్లు ఇతని నెట్‌వర్క్‌లో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. వారికి ఆకర్షణీయ ప్యాకేజీలు ఇస్తాడని పేర్కొన్నారు. మోసాల ద్వారా కొల్లగొట్టే కోట్ల రూపాయలను ఎప్పటికప్పుడు చైనా, తైవాన్ దేశాలకు తరలించేవాడని వివరించారు. ఒక్క తెలంగాణలోనే వందల సంఖ్యలో రోనాక్ బాధితులు ఉన్నట్లు తెలిపారు.

### అతిపెద్ద లీడ్..!

రోనాక్‌ను అరెస్టు చేయడంతో తమకు అతిపెద్ద లీడ్ దొరికిందని సీసీఎస్ పోలీసులు చెబుతున్నారు. ఇతని నెట్‌వర్క్‌లో ఉన్న సైబర్ చీటర్లను పట్టుకోగలిగితే.. లక్షల మంది అమాయకులను మోసాల బారిన పడకుండా కాపాడినట్లవుతుందంటున్నారు. రోనాక్‌కు సహకరిస్తున్న సైబర్ సెక్యూరిటీ నిపుణులు, సోషల్ మీడియా మేనేజర్లు, యాప్ డెవలపర్లు పట్టుబడితే.. వారి ద్వారా గొలుసుకట్టు అరెస్టులు జరిగే అవకాశాలున్నాయని తెలిపారు.

## మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ 79వ జయంతి ఉత్సవాలు




**శుభ తెలంగాణ :**మాజీ ప్రధాని , భారత రత్న రాజీవ్ గాంధీ 79వ జయంతి ఉత్సవాలు మియాపూర్ డివిజన్లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జేరిపేటి జైపాల్ ముఖ్య అతిథి గ పాల్గొని రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు . జైపాల్ గారు మాట్లాడుతూ రాజీవుని జీవితం దేశానికి అంకితం అని కొనియాడారు . ఈ కారిక్రమానికి సేవాదళ్ ప్రెసిడెంట్ గోల్కొండ శేఖర్ , యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ మొహసిన్ ,జహంగీర్ , రాజేందర్ , అజీముద్దీన్ , రాజన్ ,రాజేష్ , కొండా ,శేరిలింగంపల్లి సోషల్ మీడియా కన్వీనర్ కవిరాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## షేక్ జాన్ సైదా ఆధ్వర్యంలో 205 మందికి ఉచితంగా కళ్ళ జోళ్లు పంపిణీ



**(శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )ఆగస్టు 20 :**యడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామంలో మెగా కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ఆధ్వర్యంలో 205 మందికి ఉచితంగా కళ్ళ జోళ్లు పంపిణీ చేయడం జరిగింది వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సయ్యద్ ఖాసిం , సయ్యద్ మస్తాన్ వలీ, షేక్ బాజి, షేక్ మస్తాన్ మాజీ ఉప సర్పంచ్,15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు , శాఖ పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, పట్నం కరిముల్ల , జమ్మలమడక ఆదిబాబు, %ూఫ్అంష్ట్ర%, జిలానీ, కరీం పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు



**శుభ తెలంగాణ, చిలకలూరిపేట ఆగస్టు 20:**తిమ్మాపురం గ్రామానికి చెందిన వంశీ గారి నూతన హెూటల్ చిలకలూరిపేట పట్టణంలో పాత పసువులసంత వద్ద హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది.
నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామంలోని రాత్రి రేపల్లె శ్రీను గారి కుమారుని వివాహము జరగగా ఈరోజు వారి ఇంటికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.
తదుపరి గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం నందు నర్రా రాజేష్ గారి కుమారుడు కుమార్తె నూతన వస్త్రాలు ఫంక్షన్ కి విచ్చేసి ఆ చిన్నారులను ఆశీర్వదించటం జరిగింది. చిలకలూరిపేట పట్టణంలోని, 6వ వార్డు నందు షేక్ అబ్దుల్లా గారి కుమారుని అన్నప్రాస%శీ% కార్యక్రమానికి విచ్చేసి ఆ చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.
అంతరం చిలకలూరిపేట పట్టణం, సింగ్ కళ్యాణ మండపము నందు చల్ల పోతురాజు గారి కుమారుని వివాహమునకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. చిలకలూరపేట, పట్టణం ప్రత్తిపాటి గార్డెన్స్ నందు పెంటల శేషయ్య గారి మనుమరాలు నూతన వస్త్రాల ఫంక్షన్ కి విచ్చేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు, ప్రత్తిపాటి వెంకటకుమారి గారు పార్టీ నాయకులు పలువురు విచ్చేసి ఆశీర్వదించారు.

## భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోలోని మహిళ సంక్షేమం హార్దిక అభివృద్ధి కలిగించే పథకాలు ప్రజల్లోకి తీసుకునే వెళ్లే మహా శక్తి కార్యక్రమం



**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట) ఆగస్టు 20:**యడ్లపాడు మండలంలోని సంగం గోపాలపురం గ్రామంలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు రాష్ట్ర మహిళా కార్యదర్శి జరీనా సుల్తానా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమర రమాదే వినియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి పోపురి లక్ష్మీ నియోజకవర్గ కార్యదర్శి వనిత భాయ్ పట్టణ మహిళా అధ్యక్షరాలు అద్దంకి అనిత భాయ్ ,పట్టణ మహిళా కార్యనిర్వహక కార్యదర్శి షేక్ బషీరూన్ బిట్ర శ్రీదేవి బెల్లంకొండ రేష్మ గ్రామ తెదేపా అధ్యక్షుడు ఆంజనేయులు జీ.శ్రీను డి.సూరిగారు ఆదిశేషు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రగతి నగర్ నూతన కమిటీ ఎన్నిక...






**రజకులు దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ ఉండాలని డిమాండ్: సాంబరాజు కుమార్....**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20,(శుభ తెలంగాణ)**మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం ప్రగతి నగర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాంబరాజు కుమార్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సభకు నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్,జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర యూత్ అధ్యక్షులు లకడంపల్లి నర్సిములు, రాష్ట్ర విద్యార్థి అధ్యక్షులు సిహెచ్. బస్వరాజ్,రాష్ట్ర యూత్ కార్యదర్శి కొండ్రాతి రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రజకుల చిరకాల వాంఛ ఐన ఎస్సీ జాబితాలో చేర్చే విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అసెంబ్లీలో పార్లమెంట్ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేసారు. ఎస్సీ జాబితాలో ఉన్న 17 రాష్ట్రాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఉద్యోగాల్లో లబ్ధి పొందుతున్నారని మిగతా12 రాష్ట్రాలలో అందుకు బిన్నంగా ఉందన్నారు. ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం ఒకే రిజర్వేషన్ ఉండాలి కానీ బిన్న రిజర్వేషన్లు ఉండటంచేత ఆర్థిక అసమానతలు ఏర్పడుతున్నాయని సమాజంలో అది మంచిది కాదని అబిప్రాయపడ్డారు.ప్రగతి నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నికల్లో బాగంగా ప్రగతినగర్ అధ్యక్షులుగా లిమటమ్ కన్నయ్య,ఉపాధ్యక్షులుగా రావి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అరవపల్లి గోవింద్, కోశాధికారిగా లికొండపల్లి అర్జున్ రావు, సంయుక్త కార్యదర్శిగా స్వయంబరపు లోవరాజు, కార్యవర్గ సభ్యులుగా కొండపల్లి వెంకటేష్, రావి చిన్నరావు ,కడ్జర దుర్గారావు, చల్లపల్లి సత్తిబాబు ఎన్నుకున్న సభ్యులకు జిల్లా అధ్యక్షులు సాంబరాజు కుమార్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతను సక్రమంగా జాతి శ్రేయస్సుకై అభ్యున్నతికై ఎస్సీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తామని అన్నారు.ఈ సభకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాల అప్పరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సైనవరపు కురుమూర్తి,రాపర్తి అజయ్,శ్రీ దుర్గా భవానీ ప్రగతి నగర్ రజక సంఘం సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వర్యులు విడుదల రజిని

**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట )ఆగస్టు 20:**చిలకలూరిపేట రూరల్ ఎంపీపీ దేవినేని శంకరరావు నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీమ%ఖీజ%తి విడదల రజిని



## ప్రభకి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన యువ నేత విడదల గోపీనాథ్



**శుభ తెలంగాణ ;: (చిల కలూరిపేట) ఆగస్టు 20 :**శ్రావణమాసం సందర్భంగా రైతులందరూ వర్షాలు పడాలి, పాడిపంటలు బాగుండాలి అని చిలకలూరిపేట పట్టణంలోని 19వ వార్డు సుధావారిపాలెం నుండి నాదెండ్ల వినాయకుడి గుడి వరకు తీసుకెళ్లనున్న ప్రభకి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన యువ నేత విడదల గోపీనాథ్ ,మునిసిపల్ చైర్మన్ రఫ్గాని , పట్టణ అధ్యక్షుడు పట్టాన్ తలహా ఖాన్ ,బైరా కృష్ణ , విడదల కమలెంద్ర ,బండ్ల శ్రీను, కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## మూగచింతల గ్రామ పంచాయతీ లో పర్యటించిన ఎమ్మెల్యే కె.పి



**శుభ తెలంగాణ : మార్కాపురం ఆగస్ట్20:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పొదిలి మండలం కొండాయపాలెం గ్రామ సచివాలయం పరిధి మూగచింతల గ్రామ పంచాయతీలోని ఎస్సీ పాలెం, హరిజన కాలనీలలో గడప గడపను సందర్శించి ప్రజలతో మమేకమై జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి లబ్ధిదారులకు వివరించి వారికి సంక్షేమ కరపత్రాలను అందజేసిన ఎమ్మెల్యే శ్రీ కె.పి నాగార్జున రెడ్డి .
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు కంభం మాజీ శాసనసభ్యులు శ్రీ ఉడుముల శ్రీనివాస రెడ్డి ,సర్పంచి దేవరపు చిన్నమ్మి, సొసైటీ ప్రెసిడెంట్ కామసాని వెంకటేశ్వరరెడ్డి,గ్రామ ముఖ్య నాయకులు కోటి, దేవరపు వెంకటేశ్వర్లు, శేషి రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రాబోయే ఎన్నికలలో దేశంలో నడుస్తున్న అరాచక పాలనకు చరమగీతం

**యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి ఆర్ గౌస్**



**ప్రకాశం జిల్లా శుభ తెలంగాణ ::** రాబోవు ఎన్నికలలో బిజెపిని దేశం నుండి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి వీఆర్ గౌస్ అన్నారు ఈరోజు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక మంగమూరు రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు యువజన కాంగ్రెస్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై దివంగత రాజీవ్ గాంధీ కి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో సమాచార విప్లవానికి నాంది పలికినటువంటి మహానీయుడు రాజీవ్ గాంధీ అని ఈరోజు భారతదేశంలో సమాచార వ్యవస్థ ఇంత పెద్ద ఎత్తున ప్రజలకి ఉపయోగపడుతుందంటే దానికి కారణం రాజీవ్ గాంధీ అని అదే విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థకి ఆరోజు పునాదులు వేసి పల్లె ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందని చాటి చెప్పిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉన్నదని నమ్మి ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత యొక్క ప్రాధాన్యాన్ని చాటి చెప్పే విధంగా 18 సంవత్సరాల వయసుకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే చెందుతుందని గౌస్ అన్నారు అయితే ఈరోజు బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధిని పక్కనపెట్టి ప్రజల మధ్యలో విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని కులాలుగా మతాలుగా ప్రాంతాలుగా విభజిస్తూ మనిషికి మనిషికి మధ్య విద్వేష వైశాల్యాలు రెచ్చగొడుతుందని ఈ దేశంలో ఉన్న ధనికులు మరింత ధనికులుగా పేదవారు మరింత పేదవారుగా తయారయ్యారని నిరక్షరాస్యత నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు రాబోవు రోజులలో ప్రజలు దేశంలో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు.


## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నర్సాపూర్ శుభ తెలంగాణ :** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎన్.యస్. యూ.ఐ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నర్సాపూర్ లోని వృద్ధాశ్రమంలో అరటి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి వారు పునాది వేశారని, కంప్యూటర్ విప్లవం, టెలికం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని, గ్రామ గ్రామానికి టెలిఫోన్ సదుపాయాన్ని వారు కల్పించారు అని అన్నారు, పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి బాటలు వేశారన్నారు. భారతదేశం 21వ శతాబ్దంలో అభివృద్ధి చెందడానికి వారు చేసిన పనులు కారణమని అన్నారు. 18 సంవత్సరాలకే ఓటు కల్పించడం ద్వారా యువకులకు రాజకీయాల పట్ల అవగాహన కల్పించిన వారని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ,ఎన్ యస్. యూ.ఐ జిల్లా అధ్యక్షుడు హరీష్ వర్ధన్,ఆనంద్, సుధీర్, కృష్ణ, ధన్ సింగ్, అజ్జు, కృష్ణారెడ్డి, ప్రభు లింగం, అల్తాఫ్, చక్రవర్తి, కళ్యాణ్, సాయి, రవితేజ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారానే గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక చేయాలి

● తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి



**శుభ తెలంగాణ తొర్రూర్ డివిజన్ :** గ్రామసభల ద్వారానే గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి డిమాండ్ చేశారు .ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాజీ పిఎసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలో పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఇప్పటివరకు అనిపించని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సందర్భంలోఓటర్లను ప్రభావితం చేసే విధంగా వారి చర్యలు ఉన్నాయన్నారు. అదేవిధంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు కేటాయించకుండా గ్రామాలలో గృహలక్ష్మి ద్వారా ఇండ్లు నిర్మాణం జరుగుతాయని అబద్ధపు ప్రచారం చేస్తూ ప్రజల్ని గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన నియమావళి ప్రకారం రేషన్ కార్డు తప్పనిసరి చేయడం జరిగింది కానీ గత నాలుగు సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేయలేదని రేషన్ కార్డు లేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వాలు ఎలాంటి ప్రజా సంక్షేమ పథకాలు నైనా గ్రామసభల ద్వారానే ఎంపిక జరిగేదని కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు గత ఎన్నికల ముందు రెండు పడకల ఇల్లు నిర్మించుకోవడానికి పత్రాలు ఇచ్చి ఇప్పటివరకు నిర్మించి ఇచ్చిన దాఖలు లేవని ఎన్నికల ముందు హడావుడి చేయడమే అని విమర్శించారు. ఎన్నికల ముందు అధికారులకు లబ్ధిదారులు ఎంపిక చేస్తామనిగ్రామాలలో తిప్పడం అంటేనే వారి దివాల కోరుతనానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్ అచ్చిరెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి మేకల కుమార్, సుంచు సంతోష్, దీకొండ మధు, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోయిన రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిరాం నాయక్, రాయి పెల్లి రాజు జలగం రామ్మూర్తి గౌడ్ కల్లూరి కుశాల్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హరితహారం పేరుతో కోట్ల ప్రభుత్వ ధనం వృధా



**బూర్గంపహాడ్ ఆగస్ట్ 20 శుభ తెలంగాణ :**గ్రామపంచాయతీ ల ఫారెస్ట్ అధికారుల పనే మొక్కలు అటామిలో పారేశారుమొక్కలు పెంచి పెద్ద చేసి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు బూర్గంపాడు మండలంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా ఉంది ఇంటింటికి 5 మొక్కలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిస్తే పెంచిన మొక్కలని ఒక ట్రాక్టర్ లోడు మొక్కలని కృష్ణసాగర్ అడిమిలో పడేశారు ఎ పంచాయతీ అనే తెలియకుండా

లక్ష్మీపురం, ముసలి మడుగ, కృష్ణ సాగర్, ఈ పంచాయతీల పరిధిలో అడిమిలో పోసిన మొక్కలు వీటి పైన కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ఎవరైతే ఇంత దారుణంగా కోట్ల రూపాయలు వృధా చేసిన అధికారులుపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ ప్రజల సొమ్ము ఇంత దారుణంగా వృధా చేస్తున్న అధికారులపై వెంటనే కలెక్టర్ గారు బూర్గంపాడు తాసిల్దార్ గాని చర్యలు తీసుకోవాలని మరొకసారి అధికారులకు తెలియజేస్తున్నాం.

# కమ్యూనిటీ హాల్ దర్వాజా ముహూర్తం చేసిన సర్పంచ్



**శుభ తెలంగాణ :**గీసుకొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ. గ్రామంలో కమ్యూనిటీ హాలు దర్వాజను ఆదివారం గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి చేతుల మీదుగా దర్వాజా ముహూర్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోని పురోహితులు భాగవతుల మోహన్ శర్మ ముఖ్య నాయకులు వార్డు మెంబర్స్ వివిధ కులాల పెద్దమనుషులు గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దాదయిపల్లి గ్రామంలో సమస్యలను తెలుసుకుంటూన గడప గడప తిరుగుతున్నా త్రిషమ





**శుభ తెలంగాణ టేక్మాల్ :** టేక్మాల్ మండల పరిధిలో గడప గడప తిరుగుతిన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా కూతురు త్రిషమ తండ్రి కోసం తండ్రి అషయ్యన్నే తన ఆశయంగా పేరుకొని పల్లె బాట ఆడ బిడ్డ మన అందోల్ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో పర్యటిస్తున్నారు 32 వ రోజు టేక్మాల్ మండలంలోని ఆదివారం రోజున దాదా గ్రామంలో గ్రామంలో గడప గడప తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు టేక్మాల్ మండలం లో వైస్ ఎంపీపీ గా ఉన్న స్వప్న రాజు గౌడ్ కు సహకరించక పోవడం తో అభివృద్ధి కావడం లేదన్నారు గతం వేసిన రోడులే ఉనాయనారు క్రాంతి కిరణ్ గెలిచాక ఏ ఒక రోజుకూడా మరమత్తులు చేయలెరణరు కుసంగి దాదయిపల్లి రోడ్డు పనులు నేట్టి వరకు పూర్తి చేయలేరని అన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మండల వైస్ ఎంపీపీ మంజుల రాజు గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు మజర్, జిల్లా ఎన్ యస్ యు ఐ నాయకులు మహేష్ రెడ్డి, మండల ఎన్ యస్ యు ఐ అధ్యక్షుడు అడివయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు సిద్దు, ఖాజా, దాదాయిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్షి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, అంజయ్య,నారాయణ గౌడ్, భక్తుల కిషోర్, లక్ష్మయ్య,యాద గౌడ్, సంగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్, యూసుఫ్, మాణిక్యం, కిరణ్, మహేష్ రెడ్డి, సాయ గౌడ్, నెహ్రు, ప్రవీణ్, సంగమేశ్వర్, మధు, నర్సింలు, యాదుల్, హరి ప్రసాద్, శ్రీనివాస్, కృష్ణ, షాదుల్లా, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దామన్న గారి అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో ఉండే నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడు

● బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలాకంటి శేఖర్ రెడ్డి
● మానవత్వంతో పేదలకు అండగా నిలుస్తున్న బి.ఎన్.రెడ్డి ట్రస్ట్
● గాయపడ్డ కుటుంబానికి 15వేల ఆర్థిక సాయం అందివేత



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 శుభ తెలంగాణ :** బి.ఎన్.రెడ్డి ట్రస్టు ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన శెట్టిమల్ల శ్రీకాంత్ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డ అనే విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని ఆదివారం మాల్ కేంద్రంలోని పీపుల్ హాస్పిటల్ కి వెళ్లి శ్రీకాంత్ పరామర్శించి తక్షణ సాయం కింద 15 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తన ట్రస్టు నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు ఓదార్చి, నేనున్నానని ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులు సహాయం అందించిన ఇచ్ బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి శేకర్,తెల్గమల్ల రవి,పంబాల ఆంజనేయులు,బండి అలెగ్జా%శీ%దర్,గుండె రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను శాశ్వతంగా ఉద్యోగలు ఉద్యోగాలకు తొలగించాలి.

● ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలునాయక్.



**శుభ తెలంగాణ :** డిమాండ్: ఈరోజు తోరూర్ డివిజన్ కేంద్రంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భూక్య గిరి మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి. ధరావత్ భీమా నాయక్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని కాపాడవలసిన రక్షక భటులు ఇటువంటి చర్యలు పాల్పడడం విషాదకారం తన కూతురి వివాహానికి కట్నం డబ్బులు కోసం బంధువుల ఇంటికి వెళ్లాలని రోడ్డు మీద ఉన్న గిరిజన మహిళపై పోలీసులు పోలీస్ స్టేషన్ తీసుకుపోయి మరి పాసవికంగా కొట్టరానిచోట్ల కొట్టి రాత్రంతా పోలీస్ స్టేషన్లో ఉంచి కొట్టి చూస్తుంటే మనం ఏ సమాజంలో ఉన్నాము పాలకులు సిగ్గుపడాలి అని వారు డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థనే మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించిన పోలీసులు మరియు ఎస్ఐ ను శాశ్వతంగా ఉద్యోగలు తొలగించి ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు పెండ్లి పోలీసులని చెప్పుకుంటూ మరో వైపు ఇలాంటి అరాచకాలకు పాల్పడడం సిగ్గుచేటు. ఆమె కూతురు పెళ్లి కని బంధువుల దగ్గర నుంచి 3 లక్షలు తీసుకొస్తుంటే ఆ డబ్బులు కూడా తీసుకోవడం ఎంతవరకు సమంజసం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆమె కూతురు పెళ్లి ప్రభుత్వం బాధ్యత తీసుకొని చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన మహిళ మంత్రి ఉండి సత్యవతి రాథోడ్ ఇంతటి ఘోరమైన సంఘటన జరుగుతుంటే నోరుమెదకపోవడం సిగ్గుచేటు. గిరిజన ప్రతినిధులు మంత్రి ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడకపోవడం వారి దివాన కోరుతున్నాను నిదర్శనం. ఇప్పటికైనా స్పందించి గిరిజన మహిళలకు న్యాయం జరిగేలా అరాచకానికి పాల్పడ్డ పోలీసులకు తగిన శిక్ష పడే విధంగా సురవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పక్షంలో ఎస్సీ ఎస్టీ కమిషనర్ మానవ హక్కుల కమిషన్ కుటుంబ సభ్యులతో కలిసి కలుస్తామని వారు అన్నారు.

# ప్రజా కళలను పరిరక్షించాలి.

## ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు.

**శుభ తెలంగాణ తొర్రూర్ డివిజన్ :** కనుమరుగు అవుతున్న ప్రజా కలలను ప్రభుత్వం పరిరక్షించాలని ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ నక్క సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సంఘం సమావేశం గజ్జి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1942లో ఆవిర్భవించిన ప్రజానాట్యమండలి నాటి నుండి నేటి వరకు ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అవుతూ. ప్రజా ఉద్యమాల వైపు ప్రజలని మళ్లించడంలో ముందు ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని. ప్రజా కార్లు పెట్టే బాధలను తన పాట ఆట వీధి నాటకాలు బుర్రకథల రూపంలో వర్గాలకు చైతన్యం నింపిన సంఘం ప్రజానాట్యమండలి అని అన్నారు.కనుమరుగు



అవుతున్న ప్రజకలలను ప్రభుత్వం పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి, ప్రజాసంఘాల నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, బోర స్వామి, మట్టపల్లి కుమార్, తిమ్మిడి రవి, మహేష్, కొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

# శివసత్తుల పూనకాలతో మారు మోగిన వడ్డెర గూడెం.



**శుభ తెలంగాణ :**అమ్మవారికి శివశక్తుల పూనకాలతో యాటపోతుల బలిసి బోనాలను నైవేద్యంగా ముత్యాలమ్మకు సమర్పించారు. గూడూరు మండలం వడ్డెరగూడెం గ్రామంలో గత సంవత్సరం ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అమ్మవారికి ఆదివారం రోజున సమర్పించి ఊరంతా పండుగ వాతావరణ జోరు గ్రామంలో నెలకొన్నది. పాడిపంటలు పశు సంపద పిల్లాపాపల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా అమ్మవారికి ముక్కులు సమర్పించి హారతులతో డప్పు వాయిద్యాలతో ఊరంతా బోనాల పండుగ ఘనంగా చేసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, సంపంగి. రామచంద్రు, సంపంగి రాములు, సంపంగి. రాజు, రవి,సూర.రాజు, వల్లెప్ శ్రీను, గంగయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు



అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ కమిటీ సభ్యులు

నేషనల్ హ్యూమన్ రైట్స్ అవార్డు ఫంక్షన్ కి ఝాన్సీ రెడ్డిని ఆహ్వానం పలికిన మహిళా మండలి కమిటీ సభ్యులు

**శుభ తెలంగాణ :ఆగస్ట్ 20 తొర్రూర్ డివిజన్ :**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి నివాసంలో ఈరోజు హృదయపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ మహిళా మండలి కమిటీ సభ్యులు కలిసి వారికి పుష్పగుచ్చం సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ, అమెరికాలో స్థిరపడి సుమారు 20 సంవత్సరాల తర్వాత భారతదేశం హైదరాబాదుకు మహబూబాబాద్ తొరూరు పాలకుర్తి కిరావడం పేదలకు విద్యార్థులకు చదువుకునే వారికి అనాధలకు ప్రజలకు సహాయం చేయడం హర్షణీయమని అన్నారు,1 16.హ్యూమన్ రైట్స్ చేసే కార్యక్రమాలు వారితో చర్చించడం జరిగిందని అన్నారు, మంచి కార్యక్రమంలో నా వంతు సహాయం ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లీగల్ అడ్వైజర్ ఈ వంశీకృష్ణ, కరీంనగర్ డిస్ట్రిక్ట్ ఈ శ్రావణ్ కుమార్, మహిళా మండలి సభ్యులు ప్రెసిడెంట్ ప్రీతి శేర్లింగంపల్లి జనరల్ సెక్రటరీ సురేఖ, శేర్లింగంపల్లి కాన్స్టెన్సీ వైస్ ప్రెసిడెంట్ రేణుక, ఏ సంపత్, మహబూబాబాద్ జిల్లా కమిటీ మెంబెర్ సురేష్, కురవి మండలం కమిటీ సభ్యులు అజ్మీర సురేష్, తదితరులు పాలొగొన్నారు

# అత్యధిక వైద్య సేవలు అందించడమే మాలక్ష్యం..

వివేర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బి. వీర చౌదరి..

**ఎల్బీనగర్, ఆగస్టు 20 శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వివేర హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, డిసిపి సాయి శ్రీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేర హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ బి. వీర చౌదరి మాట్లాడుతూ.. అత్యాధునిక వైద్యసేవలు, ప్రత్యేకమైన వైద్య నిపుణులతో అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి అనుభవం కలిగిన డాక్టర్లతో హాస్పటల్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరలుకు వైద్యం అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, వివేర హాస్పిటల్ యజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ బి. వీర చౌదరి, డైరెక్టర్స్ దాసరి వినయ్, ఉపేందర్ గౌడ్, నాగబాబు, జిఎం బీడీ. స్వామి, సిహెచ్ ఫర్వేజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
21 ఆగస్టు 2023
www.subhatelangana.in



# పాలకుర్తి లో బిజెపి జెండా ఎగురడం ఖాయం.

- హుబ్లీ ధార్వాడ్ ఎమ్మెల్యే మహేష్.



**శుభ తెలంగాణ** :రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీజెండా ఎగురవేయడం ఖాయం అని హుబ్లీ ధార్వాడ్ ఎమ్మెల్యే మహేష్ తంగినకై ఆశాభావం వ్యక్తంచేశారు. బీజేపీ చేపట్టిన ప్రవాసీ యోజన కార్యక్రమంలో రాష్ట్రంలోని 119నియోజకవర్గాల్లో ఒక్కో ఎమ్మెల్యే వారం రోజుల పాటు విస్తృత పర్యటన చేసి పార్టీ పటిష్టత కోసం పనిచేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన హుబ్లీ ధార్వాడ్ ఎమ్మెల్యే మహేష్ తంగినకై తొర్రూరు లో స్థానిక కిరాణా ఫంక్షన్ హాల్ లో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతోంది అని తెలిపారు.ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని సాధ్యం కాని హామీలు ఇచ్చి మోసపూరిత మాటలతో మరోసారి మోసం చేయడానికి కేసిఆర్ కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల కోసం 4కోట్ల ఇండ్లు నిర్మించి అర్హులైన పేదలకు అందించడం జరిగింది అని, రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు కనీసం లక్ష ఇళ్ళు కూడా కట్టించి ఇవ్వలేక పోయారు అని తెలిపారు.బీజెపి జాతీయ నాయకత్వం తెలంగాణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ని అధికారంలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేస్తున్నారని ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురడం ఖాయం అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య,లేగా రాం మోహన్ రెడ్డి,కర్ర శ్రీనివాస్ రెడ్డి, పాకనాటి ధామోధర్ రెడ్డి,కోటేశ్వర్, రంగు రాములు,మహెందర్, శంకర్, పల్లె కుమార్,ఝాన్సీ, సురేష్, సుధాకర్ రవి, రవిబాబు, నరేందర్, రాజేష్, శివ, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యక్రమ సన్నాహక సమావేశం



**శుభ తెలంగాణ** :వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఈ సందర్భంగా నాగేల్లి సుధాకర్ మాట్లాడుతూ బిజెపి నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా భువనగిరి నియోజకవర్గానికి కర్ణాటక రాష్ట్రం చించోలి నియోజకవర్గం శాసనసభ్యులు అవినాష్ జాదవ్ రావడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఈ మంగళవారం రోజున వలిగొండ మండలానికి కూడా విచ్చేస్తున్నారు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి చందా మహేందర్, సి ఎన్ రెడ్డి, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, కనతల అశోక్ రెడ్డి, కందుల తనీషా బచ్చు శ్రీనివాస్ బోళ్ళ సుదర్శన్, అంతటి పాండు, ఎలిమినేటి వెంకటేశం దయ్యాల వెంకటేశం ,రేగురి అమరేందర్, జక్కా నర్సిరెడ్డి హరీష్ ,నరేందర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**శుభ తెలంగాణ** :స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు టిపిసిసి కార్యదర్శి,ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన కృషితోనే ఐటి రంగం అభివృద్ధి చెందిందని చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందేలా అభివృద్ధిని సాధించిన ఘనత రాజీవ్ గాంధీదేనని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. నాటి పరిపాలన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమని వాటిని ప్రజలంతా గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు కూతుబ్ అలీ, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, గుడ్ల అర్జున్, ఓర్సు శ్రీనివాస్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీదే..



- ఘనంగా శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్

**నర్సింహులపేట, శుభ తెలంగాణ** :)భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కేంద్రంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశం అత్యాధునికరించడంలో టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి దేశాన్ని కంప్యూటర్ యుగంలో ముందుకు నడిపించారు, అనేక సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చూశారని ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశం ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టారని కొనియాడారు, జయంతి వేడుకలు కార్యక్రమంలో పెద్దనాగారం స్టేజి సర్పంచ్ సోమిరెడ్డి ఉపసర్పంచ్ అనిల్ రాజేందర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ పల్లెల శ్రీనివాసరావు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ ఉప్పలయ్య మల్లయ్య మధుకర్ రెడ్డి మహబూబ్ ఖాన్ అనిల్ నయక్ పర్వ రాములు రమేష్ శ్రీనివాస్ రాజేందర్ నాయక్ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు దస్రు నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న గౌడ్ కిసాన్ సెల్ పి ఎస్ ఎస్ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు లింగారెడ్డి బూత్ క్లస్టర్ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు అల్వాల శ్రీనివాస్ దోమల యాదగిరి గౌని యాదగిరి ఉపేందర్ గౌడ్ గుండాల బిక్షం ఎరనాగి రమేష్ కాంగ్రెస్ శ్రేణులు అనిల్ కుమార్ యాదవ్ య కన్నా లింగన్న యాదవ్ మధు కొంపల్లి యకన్న రమేష్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ ఇసుక లారీల అడ్డ తొలగింపు

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..

**ఎల్బీనగర్, ఆగస్టు 20 శుభ తెలంగాణ** :ఎల్బీనగర్ నియోజకవర్గం ఆటోనగర్ గల ఇసుక లారీల అడ్డను అతి త్వరలో తొలగిస్తాం అని టిఎస్ఐఐసి (%యా××జ%) ఎండి. నరసింహారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆటోనగర్ లోపల ఉన్న ఐలా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుండి ఇసుక లారీల అడ్డ వల్ల దాదాపు చుట్టుపక్కల ఉన్న పదిహేను కాలిన వాసులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. వారు వచ్చి ఇక్కడ ఉన్న దాదాపు 11 ఎకరాల స్థలాన్ని పరిశీలించి గతంలో నేను అవతార్ రింగ్ రోడ్ వద్దకు తరలించాలని ప్రతిపాదనలు చేయడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం వారిని కలిసి ఆటో నగర్ లోని లారీల అడ్డా గురించి వివరించిన నేపథ్యంలో వారు రావడం జరిగింది. స్థలం అనుకూలంగా ఉంటే ఇసుక లారీ లాడ్డానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే లారీల బెడద నుండి ప్రజలకు పూర్తిస్థాయి విముక్తి లభిస్తుంది. రాబోయే రోజుల్లో రోడ్డుమీద ఇసుక లారీలు ఆగకుండా చూసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థలంలో వారికి కనీస సౌకర్యాలు అయినా మంచినీటి సౌకర్యంత్రశాలలు



పడుకోవడానికి తగిన వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రధానమైన సమస్యలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రవి, మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు కందుకూరి నాగరాజు, జగదీష్, యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, రవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళాపై పోలీసుల థర్డ్ డిగ్రీని తీవ్రంగా ఖండిస్తున్న

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు
డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్..

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు,
హెూంమంత్రిని భర్తరఫ్ చేయాలి..

పోలీసు అధికారులను విధుల నుంచి
తొలగించాలి..

బాధితురాలికి రూ.కోటి నష్ట పరిహారం
చెల్లించాలని డిమాండ్..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ** :గిరిజన మహిళాపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించి, బాధిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అర్ధరాత్రి ఎల్బీనగర్ పోలీసుల థర్డ్ డిగ్రీలో తీవ్రగాయాలై బిఎన్ రెడ్డి నగర్ లోని శ్యామ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన మహిళ వద్య లక్ష్మీని ఆదివారం డాక్టర్. ఆర్ఎస్ ప్రవీణ్ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే, ఆమె పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించిన తీరు అమానవీయమన్నారు. రాత్రంతా పోలీస్ స్టేషన్ లో ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించి,మహిళాపై మోకాళ్లు, పిక్కలు, తొడలపై లాఠీలతో చితకబాదడం దుర్మార్గమన్నారు. నగరం నడిబొడ్డున జరిగిన సంఘటనకు నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే హెూంమంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఇటీవల హైదరాబాద్ పాత బస్తీకి చెందిన సామజిక కార్యకర్త హత్య షేక్ సయీద్ బావజీర్ ను బండ్లగూడలో హత్యకు గురయ్యాడన్నారు. హత్యకు ముందే హెూం మంత్రికి మహమూద్ అలీకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన అతని ప్రాణాలు పోలీసులు కాపాడలేకపోయారని విమర్శించారు. దొంగతనం కేసులో అరెస్టు ఖదీర్ ఖాన్, మరియమ్మ లాకప్ డెత్ లు పోలీసుల హత్యలేనన్నారు. పోలీసులు కేవలం బహుజనుల మీదనే దాడులకు పాల్పడుతున్నారు కానీ లిక్కర్ స్కాంలో రూ.100 కోట్లు ముడుపులు చెల్లించిన కవితను మాత్రం ఈడీ పోలీసులు ఆమె ఇంటికి వెళ్ళి విచారించారని విమర్శించారు. దేశంలో ఎక్కడో సంఘటన జరిగితే స్పందించే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఅర్ నగరంలో జరిగిన సంఘటనకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బాధితురాలి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. పరామర్శించినవారిలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. వెంకటేష్ చౌహన్, రాష్ట్ర నాయకులు గుండెల ధర్మేందర్, అధికార ప్రతినిధి అరుణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంది లింగం, ఎల్బీనగర్ ఇంచార్జ్ జక్క యాదగిరి, నాయకులు గ్యార మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల ఆర్యోగం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం...

- 1000 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహణ...
- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి..



**శుభ తెలంగాణ** :ఎల్బీనగర్ చౌరస్తాలో ఆదివారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రజయ్ నివాస్ ఫేజ్-01, మోహన్ నగర్, కొత్తపేట్ లో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి అదేశాలనుసారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్. కార్తీక్ రెడ్డి, డాక్టర్. దివ్యా రెడ్డి అధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రగ్మా హాస్పిటల్, మల్ రెడ్డి రాంరెడ్డి కూతురు దివ్యా రెడ్డి స్వంత హాస్పిటల్ బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్ లోని వైద్య నిపుణులు, సహాయ సిబ్బంది సంయుక్తంగా పాల్గొని వైద్య సేవలు అందించారు. జనరల్ ఫిజిషియన్, కార్డియాలజిస్టు, న్యూరో ఫిజిషియన్, ఆర్థో సర్జన్, గైనకాలజిస్ట్, దర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్, అప్తమాలజీ, ఈ.ఎన్.టీ సర్జన్ తదితర నిపుణులు పరీక్షలు నిర్వహించారు. మల్ రెడ్డి రాంరెడ్డి స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... వివిధ రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, పని ఒత్తిడి, కుటుంబ పరమైన బాధ్యతల్లో పడి అనారోగ్యాల పాలవుతున్న వారి కోసం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరానికి మంచిస్పందన వస్తున్నట్లు ఆయన వివరించారు. స్థానిక ప్రజలందరూ వారందరికీ ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, గుండె, కళ్లు సబంధిత అనేక పరీక్షలు నిర్వహించి అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. వేయి మందికి పైగా పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన అన్ని మందులు ఉచితంగా అందచేశామని తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు ప్రజలకు ఓపికగా వివరిస్తూ సేవలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. కాలానుగున వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని ప్రజలకు సూచించారు. డాక్టర్ దివ్య మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, కాబట్టి దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపైన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్ నాయక్, జైపాల్ రెడ్డి, రాజశేఖర్, దీప్లా నాయక్, ఎండి షరీఫ్, కిరణ్, హుస్సేన్, కృష్ణారెడ్డి, సాయి, శరత్, శివ, రజిని, సంగీత, భాను, నరేందర్ రెడ్డి, చింటూ, సచిన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్



**శుభ తెలంగాణ** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లపు శిరీష ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి యొక్క తండ్రి పల్లపు శ్రీనుకి ఏ జే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ యువత ఏ జె ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగ బొడ్రాయి ప్రతిష్ట

**బొడ్రాయి ప్రతిష్ట అనేది మహాలక్ష్మి అంశ**

**ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి**

**బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కొరకు తన వంతుగా 51 వేల రూపాయలు**



**శుభ తెలంగాణ :**బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశ అని టి పి సి సి కమిటీ సభ్యులు మరి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం రాయపోల్ గ్రామంలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అన్నారు.. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు..ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు..ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతన ను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరు. అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని... ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యం అని అన్నారు.బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కొరకు తన వంతుగా 51 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ,మూర్తి జంగారెడ్డి, జావేద్,ప్రవీణ్,ప్రసాద్, గ్రామ వివిధ కుల సంఘాల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్ రెడ్డి, వంశీ నాయక్, శ్రీధర్ రెడ్డి, రాకి,పృధ్వీ గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**శుభ తెలంగాణ :**భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశ ప్రజ గుండెల్లో రాజీవ్ గాంధీ చెరగని ముద్ర వేసుకున్నారని, పేద ప్రజల భవిష్యత్తును మార్చిన రాజీవ్ గాంధీని దైవ సమానులుగా దేశ ప్రజానీకమంతా భావిస్తున్నారు.చిన్న వయసులోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకోనుందని ఇందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ, వైస్ ఎంపీపీ కే. శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిక్కి పాండు రంగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం,నాయకులు అరవింద్ నాయక్ బేత జంగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా పెరుమళ్ళ విక్రమ్ నియామకం



**శుభ తెలంగాణ :**ఎస్సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులుగా యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమళ్ళ విక్రమ్ ను నియమిస్తూ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బచ్చిగల్ల రమేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..జిల్లా లో ఎస్సి మోర్చా బలోపేతం చేయాలనీ అన్నారు.అలాగే రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.అనంతరం విక్రమ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎస్సి మోర్చా కార్యవర్గ సభ్యునిగా పదవి అప్పజెప్పినందుకు జిల్లా అధ్యక్షునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు నారెడ్ల వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,నందివనపర్తి మాజి సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు గడ్డం దయాకర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు,బూత్ అధ్యక్షులు గుడాల వెంకటేష్, సురేష్, శ్రీకాంత్,జపాలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రెడ్యానాయక్ పుట్టినరోజు ఘనంగా వేడుకలు



**శుభ తెలంగాణ :**బడుగు బలహీనవర్గాల ఆశ జ్యోతి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ పుట్టినరోజు వేడుకలు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే తన నివాసంలోని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ లక్ష్మి,దంపతులను గజమాలతో సత్కరించి ఐదు కింటాల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు మరి ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని . ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ యువనేత డిఎస్ రవిచంద్ర, మండల అధ్యక్షులు నున్న రమణ, జెడ్పిటిసి కమల రామనాథం, మాజీ జెడ్పిటిసి గొల్ల చర్ల సత్తిరెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, రామ్ భద్రం, గౌస్, లాల్మియా, నియ్యం కృష్ణయ్య, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ సర్పంచ్

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో నూకం శంకర్ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతపల్లి మాజీ సర్పంచ్ నట్వ గిరిధర్ ,ఎంపిటిసి ఎల్లంకి అశోక్, పిల్లి వెంకన్న, నల్ల శంకర్, చేనమోని ఆంజనేయులు, నారాయణ, కొండల్, ఎర్ర జగన్, ఎల్లంకి రవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సూర్యాపేటలోని నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభం... ముఖ్యమంత్రి కేసీఆర్



**శుభ తెలంగాణ** ::సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మరియు కలెక్టర్ వెంకట్రావు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.

- మాజీ పిఎసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి.
- తొర్రూరు కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



**శుభ తెలంగాణ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రులుగా చేసిన సేవలు చిరస్మరణీయమని భారతదేశం కోసం త్యాగం చేస్తున్న కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని కొనియాడారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని.. తెలంగాణ ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీలు ఇస్తే నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమం 60 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఏ ప్రభుత్వాలు తెలంగాణ ఇవ్వాలని ఆలోచన లేదని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల బాటలో నడిచి సోనియా గాంధీ భారతదేశానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపారని ప్రజలంతా కల్లబొల్లి మాటలు చెప్పే పార్టీలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి, జిల్లా నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మేకల కుమార్ కాందాడి అశోక్ రెడ్డి, కాందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్ ,దీకొండ మధు, సుంచు సంతోష్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గం నాయకులు బసన పోయిన రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, , అభిరామ్, ఎడ్ల వెంకటరెడ్డి, చింటూ, రాయపల్లి రాజు, జలగం రామ్మూర్తి గౌడ్, కల్లూరి కుషాల్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో ఇటీవలే నాలుగు రోజుల క్రితం ఆరో వార్డ్ మెంబర్ దుప్పల బాలయ్య మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులు దుంపల సాయిలు అంజయ్య లకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ బాయ్ బాబు సింగ్ మరియు పిట్లం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ మండలి నారాయణరెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు మేమున్నామంటూ ధైర్యాన్ని భరోసా కల్పించారు. మరియు రాంపూర్ గ్రామంలోని మాడ అంజయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి సభ్యులను పరామర్శించారు. అధ్వర్య పడవద్దని ప్రభుత్వం ఆదుకుంటుంద ని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ మరియు గౌరారం గ్రామం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ ,రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయ గౌడ్, సొసైటీ డైరెక్టర్ శ్రీరామ్, మాజీ ఎంపిటిసి శ్రావణ్, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా జయప్రకాష్

**ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షునిగా ముత్తినేని జయప్రకాష్ ఎన్నికయ్యారు.**



**శుభ తెలంగాణ** :తెలంగాణ స్కూల్ రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో నిర్వహించారు. 2023–25 సంవత్సరాలకు గాను నూతన జిల్లా అధ్యక్షునిగా ముత్తినేని జయప్రకాష్ ( సిద్ధార్థ హై స్కూల్, తొర్రూరు), ప్రధాన కార్యదర్శిగా చిర్రా యాకాంతం గౌడ్( వివేకవర్ధిని పాఠశాల, కేసముద్రం), కోశాధికారిగా వక్కంతుల అప్పారావు ( బ్రిలియంట్ స్కూల్, డోర్నకల్), చీఫ్ అడ్వైజర్ గా కుడుముల శంబారెడ్డి( దంతాలపల్లి), సలహాదారుగా అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ( లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, తొర్రూరు), కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. శ్రీధర్ రెడ్డి ( భారతి విద్యా మందిర్) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఎన్నికల కన్వీనర్ గా ట్రస్మా రాష్ట్ర సలహాదారు కొమ్మినేని భూపాల్ రావు, పరిశీలకులుగా మాజీ అధ్యక్షులు శంబారెడ్డి, ఆరుద్ర పరమాత్మా చారి, చంద్రదేవ్, రాధాకృష్ణ లు వ్యవహరించారు.
ఈ సందర్భంగా భూపాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే విద్యావిధాన నిర్ణయాల్లో ట్రస్మాకు భాగస్వామ్యం కల్పించాలన్నారు.
రాష్ట్రంలో 55నుంచి 60శాతం విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలోనే విద్యనభ్యసిస్తున్నారని, ప్రభుత్వం తీసుకునే విద్యాభివృద్ధి నిర్ణయాల్లో ట్రస్మాకు అవకాశం కల్పించాలని కోరారు. కరోనా మూలంగా 1,500 పాఠశాలలు మూతబడ్డాయని, ప్రస్తుతం రాష్ట్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో 10 వేల పాఠశాలల్లో 35 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు.
నూతన జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేటు పాఠశాలలు ముందు వరసలో ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతూ విద్యా రంగ ప్రతిష్టను పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వలిగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఈ సందర్భంగా రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి,యుగంధర్ రెడ్డి,బడుగు సత్యనారాయణ,పబ్బు శ్రీనివాస్ గౌడ్,బత్తిని నాగేష్,పలుసం సతీష్,బేలెదే శ్రీనివాస్,సయ్యద్ బాబా,పంజల రమేష్ గౌడ్,అప్పిశెట్టి నరేంద్ర,పూసుకురి లింగస్వామి,కుందారపు శివ,గోలుసుల దుర్గ,తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com